క్లుప్తంగా

భూమి పూజ



కాటారం: మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి గురువారం సర్పంచ్ దోమ రాహుల్‌రెడ్డి భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతానికి గురవుతుండటంతో నివారించడంలో భాగంగా సర్పంచ్, పాలకవర్గం సభ్యులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. అందుబాటులో ఉన్న గ్రామపంచాయతీ నిధులను వినియోగించుకొని ప్రజల సౌకర్యార్థం షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

మల్హర్: ఓ వ్యక్తి తన చేయి పట్టుకోని లాగాడానికి మనస్థాపానికి గురైన ఓ మహిళ ఎలకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొయ్యూరు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ ఈనెల 17న తన ఇంటి వద్ద స్నానం చేస్తుండగా అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వెనుక నుంచి వచ్చి చేయి పట్టుకోని లాగాడు. మహిళ గట్టిగా అరవడంతో సదరు వ్యక్తి పారిపోయాడు. దీంతో మనస్థాపానికి చెందిన సదరు మహిళ ఈనెల 19న ఎలకల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ఆర్‌ఎంపీ వద్ద ప్రథమ చికిత్స చేయించి మైరుగైన వైద్యం కోసం భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు సురేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ వెల్లడించారు.

పరామర్శ

చిట్యాల: మండలంలోని గిద్దెముత్తారం ఎంపీటీసీ పప్పుల విజయలక్ష్మి అత్తమ్మ లక్ష్మి(75) అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని టేకుమట్ల జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోశారు. ఆయన వెంట సర్పంచ్ పోశాలు, అంజిరెడ్డి, నారాయణ, సురేందర్, సాంబయ్య, చేరాలు ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

వాజేడు: మండలం పరిధిలోని మొరుమూరుకు రూ.5 లక్షలు, బిజినేపల్లికి రూ.5 లక్షలు నిధులు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీంతో ఎంపీపీ శ్యామల శారద, జెడ్పీటీసీ తల్లడి పుష్పలత కొబ్బరి కాయలు కొట్టి గురువారం పనులు ప్రారభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్తమ పంచాయతీగా మొరుమూరు గ్రామ పంచయతీ ఎంపికవ్వడం హర్షనీయమన్నారు. ఈ నిధులు ప్రధాన మంత్రి ఆదర్శ్ ఆవాస్ గ్రామీణ యోజన పథకంలో భాగంగా మంజూరైనట్లు సర్పంచ్ పూసం నరేష్ తెలిపారు. గ్రామ పంచాయతీలో ఈ పథకం కింద రూ.1.64 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని అందులో ఇప్పుడు రూ.40 లక్షలు వచ్చినట్లు చెప్పారు. మిగతా డబ్బులు విడుదల చేస్తే గ్రామ పంచాయతీని సుందరంగా తీర్చి దిద్దుతామని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ కోటేశ్వరావు, కార్య దర్శి నరేష్ తదితరులున్నారు.

చేప పిల్లల పంపిణీ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బర్లగూడెం, సూరవీడు, ఆలుబాక, మరికాల, నూగూరు గ్రామ పంచాయతీలకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో చెప పిలలను జెడ్పీటీసీ పాయం రమణ చేతుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అడ్డూరి బాబు, వెంకటాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ చిడెం యామిలి, కార్యదర్శి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

వాజేడు: మండలంలోని పలు చెరువుల్లో పెంచడానికి గురువారం సాయంత్రం ఎంపీడీఓ విజయ చేతుల మీదుగా చేప పిల్లలను పంపిణీ చేశారు. వాజేడు మండలానికి 2.09 లక్షల చేప పిల్లలు రాగా గ్రామ పంచాయతీల వారీగా పంపిణీ చేశారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

వెంకటాపురం(కె): మధ్యహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు, కోడిగుడ్ల బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన వేతనాలు అసెంబ్లీలో ప్రకటించిన నాటి నుంచి ఇవ్వాలని అన్నారు. వంట కార్మికుల అక్రమ తొలగింపులను నిలుపుదల చేయాలని అన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ నల్లెట్ల సృజన్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సమ్మక్క, వెంకటలక్ష్మి నాయకులు రాంబాబు ఉన్నారు.

ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి

చిట్యాల: నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. గురువారం మండలంలోని జూకల్ గ్రామంలోని బీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జీఎంఆర్‌ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని యువతి, యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ, అర్హులకు లైసెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటు వారి రక్షణే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. పాలకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు జీఎంఆర్‌ఎం ట్రస్ట్ ఎప్పుడు అండగా ఉంటామని పేర్కొన్నారు. యువతి, యువకులు ఉచిత డ్రైవింగ్ శిక్షణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, అదే విధంగా చిట్యాల సివిల్ ఆస్పత్రిలో మధ్యాహ్న భోజన సదుపాయం రెండు, మూడు రోజులలో కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపీపీ దావు వినోద, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ గణపతి, వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ రాజ్ మహ్మద్, సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపీటీసీ జంబుల తిరుపతి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కామిడి రత్నాకర్‌రెడ్డి, కూర మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మొగుళ్లపల్లి: పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోస్టల్ శాఖ పరకాల సబ్ డివిజన్ అధికారి రామ్మూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో పోస్టల్ శాఖ పథకాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ మోటె ధర్మారావు హాజరై మాట్లాడుతూ.. తపాలా సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ప్రమాద బీమా, పొదుపు పథకాలు, మహిళలకు అత్యధిక వడ్డీరేటు ఇస్తున్న మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్, సుకన్య సమృద్ధి యోజన అకౌంట్స్, సీనియర్లకు సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీం, కిసాన్ వికాస్ పత్ర, టైం డిపాజిట్స్, రికరింగ్ డిపాజిట్స్,గురించి తదితర పోస్టల్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమావేశంలో మొగుళ్లపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ కృష్ణ, జగదీష్, సంతోష్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని రేపాకపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు గడల చిన్న సాంబయ్య, రమేష్, కుమారస్వామి, రాజు, మొండయ్య, మురళి తదితరులు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి సమక్షంలో గురువారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు హింగే మహేందర్ జీ, పోచంపల్లి ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు భిక్షపతి, రజికాంత్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ చేరిన నాయకులు

సమ్మె నోటీస్ అందజేత

మంగపేట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం నుంచి మధ్యాహ్న భోజనం వంటలు బంద్ చేసి సమ్మె చేపడుతున్నామని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ బైరి వీరస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకురాలు పర్వీన్ మాట్లాడుతూ.. గౌరవవేతనం పేరుతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండిపెడుతున్న కార్మికులకు ప్రభుత్వం నెలకు రూ.1000 చెల్లిస్తూ శ్రమను దోచుకుంటుందని విమర్శించారు. ప్రతినెలా సక్రమంగా బిల్లులు ఇవ్వక పోవడంతో వంటల నిర్వాహణకు కార్మికులు పొదుపు సంఘాల్లో చేసిన అప్పులకు వడ్డీకే సరిపోవడం లేదన్నారు. కూరగాయలు, కోడిగుడ్లు, కిరాణం సరుకులు తీసుకున్న కిరాణా షాపుల్లో అప్పులు కట్టలేకి దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయి బిల్లులు వెంటనే చెల్లించి, తమ డిమాండ్లను నెరవేర్చాలని పలుమార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేసినా ఏమాత్రం స్పందించలేదన్నారు. దీంతో వరకు నిరవధిక సమ్మె పోరాటం చేసేందుకు తమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేటి(శుక్రవారం) నుంచి చేపడుతున్నామన్నారు.



వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

వినతిపత్రం అందజేత

వెంకటాపురం(ఎం): తమ సమస్యలు పరిష్కారించే వరకు నేటి(శుక్రవారం) నుంచి నిరవధిక సమ్మె చేస్తామని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం తహసీల్దార్ ఖాజా మోహినొద్దీన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు జనగాం శోభ మాట్లాడుతూ.. ఐదు నెలలుగా వంట బిల్లులు రావడం లేదని, ప్రభుత్వం పెంచిన వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. దీంతో నిరవధిక సమ్మె చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పోచమ్మ, సరిత, సుజాత, లక్ష్మి, ప్రమీల, రమ, రాజేశ్వరి, కవిత, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ఆశవర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలి

మంగపేట: ఆశవర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ.. ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు గురువారం చేపడుతున్నట్లు ముందస్తు సమాచారం మేరకు తహసీల్దార్‌కు 18 డిమాండ్లతో కూడిన వినతీ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఆసంఘ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో 32 సంవత్సరాలు, మైదాన ప్రాంతంతో 18 ఏళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 28 వేల మంది ఆశవర్కర్లు పనిచేస్తున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం రూ 18,000 ఫిక్సిడ్ వేతనం నిర్ణయించి ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశవర్కర్ల సంఘం నాయకులు ప్రభావతి, చంద్రకళ మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీల పరిధిలోని ఆశవర్కర్లు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఆశవర్కర్లు

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ఏటూరునాగారం: సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఎస్‌బీఐ మేనేజర్ అజ్మీరా భిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు ఆర్‌బీఐ(విఐడీఎస్) ఎన్‌జీఓ సౌజన్యంతో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌బీఐ మేనేజర్ హాజరై మాట్లాడారు. బ్యాంకింగ్ రంగంలో అనేక రకమైన సైబర్ నేరాలు జరుగుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కామర్స్ హెచ్‌ఓడీ చిన్న మాట్లాడుతూ.. విద్యార్థులు మెళకువలు పాటించి తల్లిదండ్రులకు, ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. ఉద్యోగ అవకాశాలు అనేకంగా ఉన్నాయని, వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాములు, డాక్టర్ ఎం. రవీందర్, ఐక్యూ కోఆర్డినేటర్ స్వామి, రమేష్ కుమార్, రేణుక, నవీన్, జ్యోతి, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌బీఐ మేనేజర్ భిక్షపతి

క్రీడా పోటీలు ప్రారంభం

మహాముత్తారం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం ఎస్‌జీఎఫ్‌ఐ ఆధ్వర్యంలో అండర్ 14, అండర్ 17 బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ మండల స్థాయి క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ క్రీడలను ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, ఎంఈఓ దేవానాయక్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం అనిల్, జోనల్ సెక్రటరి విజయలక్ష్మి, కన్వీనర్ బానుప్రకాష్, పీడీ జితేందర్, పీఈటీ భారతి, కోచ్ రాజబాపు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం డబ్బుల కోసం తమ్ముడిపై దాడి

కాటారం: మద్యానికి బానిసైన ఓ అన్న మద్యం తాగానికి డబ్బుల కోసం ఇంట్లోకి చొరబడి తమ్ముడిపై దాడి చేసిన సంఘటనలో మండలంలోని చింతకాని గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం.. చింతకాని గ్రామానికి చెందిన ముక్కెర రమేష్ కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వాలని తన తమ్ముడు రాజబాబును నిత్యం వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో ఇటీవల రాజబాబు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో రమేష్ తలుపులు తీసుకొని ఇంట్లోకి వెళ్లి డబ్బులు ఇవ్వాలని కర్ర, చేతులతో విచక్షణరహింతగా దాడికి పాల్పడ్డాడు. రాజబాబు తీవ్రగాయాలపాలవగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి ముక్కెర రమేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని చిన్న కోడెపాక గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి నెల రోజుల క్రితం మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సెల్‌ఫోన్ గుర్తించి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా బాధితుడికి గురువారం అప్పగించారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

కాటారం: మండల కేంద్రంలోని గారెపల్లి శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి బీజేపీ నాయకులు గురువారం విరాళాలు అందజేశారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, పెద్దపల్లి మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి రూ. 50వేలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి రూ.50వేలు ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. విరాళం అందించడంపై కృతజ్ఞతలు తెలుపుతూ ఆలయ కమిటీ సభ్యులు కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్ విరాళాలు అందజేసిన వివేక్, సునీల్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మల్క మోహన్‌రావు, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, ఎంపీటీసీ ఉదుముల విజయారెడ్డి, ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, బొంతల రవి, జాడి లక్ష్మణ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



వివేక్, సునీల్‌రెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

పలిమెల: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ బుచ్చక్క అన్నారు. మండలంలోని దమ్మూర్, బూరుగుగూడెం, నీలంపల్లి, మోదేడు, పలిమెల, కామన్‌పల్లి గ్రామాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుచ్చక్క మాట్లాడుతూ.. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం సభ్యులకు తడిచెత్త, పొడి చెత్త నిర్వహణపై అవగాహన కల్పించి, శ్రమదానం కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్కమ్మ, ఏపీఎం రవీందర్, సీసీ రతన్, వీఓఎల్‌లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రమదానం చేస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

చిట్యాల: మండల స్థాయిలో ఇటీవల ఎంపికైనా వాలీబాల్ టీమ్ విద్యార్థులకు గుంటూరుపల్లి గ్రామానికి చెందిన కొంక హరిబాబు దుస్తులు బహూకరించగా ఎస్సై జె.రమేష్, ఎంఈఓ రఘపతి, సర్పంచ్ పూర్ణచందర్‌రావు చేతుల మీదుగా గురువారం పాఠశాల అవరణంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడా నైపుణ్యంతో పాటు క్రీడా స్ఫూర్తిని అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడా కారులు మహేష్, రాజు కుమార్, ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, రాజమౌళి, సమ్మయ్య, క్రీడా కారులు పాల్గొన్నారు.



దుస్తులు అందజేస్తున్న ఎస్సై, ఎంఈఓ

కేటీపీపీలో చోరీ..

- కొనసాగుతున్న విచారణ
- ఒకే రోజు 60 మంది ఇంజనీర్లు, ఉద్యోగులను పిలిచిన పోలీసులు
- ఒక్కొక్కరిని విచారణ
- చోరీకి గురైన లక్షలాది రూపాయల విలువైన వస్తువులు

గణపురం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూరు కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో మూడు నెలల క్రితం జరిగిన భారీ చోరీ సంచలనం సృష్టించింది. 1, 2, 4, 5, 6 స్టోర్ రూమ్‌ల్లోని రూ. 82 లక్షల 39 వేల విలువైన కాపర్ మెటీరియల్ చోరీకి గురైనట్లుగా ఆలస్యంగా గుర్తించిన జెన్‌కో అధికారులు గత జూన్ 6వ తేదీన గణపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసులతో పాటు చిట్యాల సీఐ, భూపాలపల్లి డీఎస్పీ.. కేటీపీపీలోని స్టోర్ రూమ్‌లను పరిశీలించి విచారణ చేపట్టారు. అప్పటి నుంచి స్తబ్ధతగా ఉన్న పోలీసులు.. చోరీకి జరిగిన రోజుల్లో విధుల్లో ఉన్న 60 మంది ఉద్యోగులను అనుమానితులుగా భావించి విచారణకు హాజరు కావాలని కేటీపీపీ అధికారులకు సర్క్యులర్ జారీ చేశారు. దీంతో డీఈ, ఏడీఈ, ఏఈ స్థాయి అధికారుల నుంచి.. జేపీఏ, ఆర్టిజన్ ఉద్యోగుల వరకు బుధవారం విచారణకు హాజరయ్యారు. చిట్యాల సీఐ వేణుచందర్, గణపురం ఎస్సై సాంబమూర్తి ఒక్కొక్కరిగా విచారణ చేపట్టారు. సుమారు రాత్రి 10.30 గంటల వరకు విచారణ చేసిన పోలీసులు గురువారం మరికొంత మంది ఉద్యోగులను విచారించారు. కాగా, పలువురు మహిళా ఇంజనీర్లు, ఉద్యోగులు తమను పోలీస్‌స్టేషన్‌కు పిలిచి విచారించడంపై తీవ్ర ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, మరమ్మతుల నిమిత్తం కేటీపీపీకి సంబంధించిన పరికరాలను చెల్పూరులోని ఓ వర్క్‌షాపు పంపుతారు.ంప'ఈ క్రమంలో సదరు షాపు యజమానితో ఏర్పడిన పరిచయంతో ఈ విలువైన వస్తువులను అధికారులు అతడికి విక్రయించినట్లు సమాచారం. ఈ క్రమంలో షాపు యజమాని ఫోన్ కాల్ డేటా ప్రకారం పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

యువకుడి అదృశ్యం

కాటారం: యువకుడు అదృశ్యమైన సంఘటన మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. దేవరాంపలికి చెందిన సాదారి ప్రశాంత్(27) అనే యువకుడు మొబైల్ ఫోన్ పోయిందని వెతకడం కోసం వెళ్తున్న అని చెప్పి ఈ నెల 19న ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై ప్రశాంత్ స్నేహితులు, బంధువులు, తెలిసినవారి వద్ద ఆరా తీశారు. ప్రశాంత్ ఆచూకి తెలియరాకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రశాంత్ సోదరుడి ప్రవీణ్ ఫిర్యాదు మేరకు గురువారం అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కొండా లక్ష్మణ్‌బాపూజీకి ఘన నివాళి



కాటారం: లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



చిట్యాల: నివాళులర్పిస్తున్న సత్యనారాయణరావు

కాటారం: తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని గురువారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో పద్మశాలి సంఘం నాయకులు నిర్వహించారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు దోమల సమ్మయ్య ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని సైతం వదిలేసిన మహోన్నత వ్యక్తి లక్ష్మణ్‌బాపూజీ అని కొనియాడారు. స్వాతంత్రోద్యమం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాచెర్ల సత్యనారాయణ, అమృత సంతోష్, మాచర్ల రాజేందర్, పులి అశోక్, పద్మశాలి ఆఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ కన్వీనర్ గాదె రమేష్, దాసరి గట్టయ్య, మాచర్ల రాజయ్య, పల్నాటి బలరాం, రాములు, జల్లారం మల్లయ్య, ఎలుగం రవి, దోమల సత్యనారాయణ, దోమల సురేశ్, దోమల శ్రీనివాస్, కొండా వెంకటేశ్వర్లు, మార్ల వెంకటేశ్వర్లు, రాజబాబు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్, పీసీసీ సభ్యుడు గండ్ర సత్యనారాయణరావు పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా, మండల నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, గడ్డం కొమురయ్య, శరత్‌బాబు ఉన్నారు.

బియ్యం అందజేత

పలిమెల: మండలంలోని ముకునూర్‌లోని ఎస్సీకాలనీకి చెందిన తిప్పనపల్లి కిష్టక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను గురువారం బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించి బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆలం సత్తయ్య, ఉప సర్పంచ్ పొడెం సుధాకర్, మాజీ సర్పంచ్ ముత్తయ్య, బీఆర్‌ఎస్ నాయకులు సరేందర్, రాహుల్, రవీన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



బియ్యం అందజేస్తున్న నాయకులు